1 MAR 2018

## బాలభవన్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

యానాం, ఏప్రిల్ 30: జవహర్ బాలభవన్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు సహకరించాలని ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్ కోరారు. 6 నుంచి 16 సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థులకు యానాం హైస్కూల్ రోడ్డులో గల జవహర్ మినీ బాలభవన్ అందుబాటులో ఉంటుందన్నారు. శాస్త్రీయ నృత్యం, గాత్ర సంగీతం, సృజనాత్మక చిత్రలేఖనం, కుట్లు అల్లికలు, వాయిద్య సంగీతం (కీబోర్డు, వీణ, వయోలిన్) వాటితో పాటు గ్రంథాలయం, క్రీడా విభాగాల్లో శిక్షణ పొందగోరే వారు బాలభవన్ కార్యాలయంలో సూపర్‌వైజర్ చింతా కొండలరావును సంప్రదించాలన్నారు. మంగళవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 4 గంటల నుంచి 6.30 వరకు, ఆదివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు చిన్నారులు పై విభాగాల్లో శిక్షణ పొందవచ్చని తెలిపారు. వివరాలకు బాలభవన్ సూపర్‌వైజర్ చింతా కొండలరావు, ఫోన్ 94415 62467లో సంప్రదించవచ్చన్నారు.

## విశ్రాంత ఉద్యోగులకు ఆరోగ్యబీమా పథకం అమలు

**• మే 1న అధికారికంగా ప్రారంభం • హర్షం వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు**



యానాం, ఏప్రిల్ 30: పుదుచ్చేరి రాష్ట్రంలోని విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వ ఆరోగ్య బీమా పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. యానాం ఎమ్మెల్యే పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు 2010లో ఈ అంశాన్ని త్వరితగతిన పరిష్కరించేందుకు తోడ్పడ్డారు. దీనికి సంబంధించి పుదుచ్చేరి ప్రభుత్వం ఇటీవల జీవో విడుదల చేసింది. ఈ పథకం ద్వారా రూ.3లక్షల 50వేల వరకు దేశంలోని సూచించిన పలు ఆసుపత్రులలో ఆరోగ్యబీమా పథక సేవలు పొందవచ్చు. వీటితో పాటు పలు దీర్ఘకాలిక సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న విశ్రాంతి ఉద్యోగులకు ఈ పథకం ద్వారా అదనంగా సంవత్సరానికి మరో 50వేలు ఆర్థికసహాయాన్ని పొందే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి ఈ పథకం అమలులోకి రానుంది. మూడు సంవత్సరాల పాటు ఇది కొనసాగనుంది. ఇన్సూరెన్స్ కంపెనీ, ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న ఆసుపత్రులలో దేశంలో ఎక్కడైనా ఈ పథకం ద్వారా వైద్య సేవలను విశ్రాంతి ఉద్యోగులు పొందే అవకాశం ఉంది. ఇటీవల యానాం విశ్రాంత ఉద్యోగుల సంఘ ప్రతినిధులు కాపగంటి సూర్యనారాయణమూర్తి, మంగా సత్యనారాయణ, నామాడి అప్పారావు తదితరులు మంత్రి మల్లాడిని కలిసి సత్కరించారు.

## రేపు పరీక్షా ఫలితాల విడుదలకు ఏర్పాట్లు పూర్తి

యానాం, ఏప్రిల్ 30: యానాం ప్రాంతానికి చెందిన అన్ని ప్రభుత్వ పాఠశాలల పరీక్షా ఫలితాలు మే 2న వెలువరిస్తామని విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్ తెలిపారు. పరీక్షా పత్రాల మూల్యాంకనం ప్రస్తుతం పూర్తి చేశారు, పాఠశాలల వారీగా వివరాలు వెలువరిస్తామన్నారు.

## శారదా ఎయిడెడ్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

యానాం, ఏప్రిల్ 30: పదవ తరగతి పరీక్షల్లో శారదా ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని ప్రధానోపాధ్యాయులు చిక్కాల వెంకటేశ్వరరావు తెలిపారు. మొత్తం 72 మంది పరీక్షకు హాజరుకాగ అందరూ ఉత్తీర్ణత సాధించడంతో నూరు శాతం ఉత్తీర్ణత నమోదయ్యిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న పరిపాలనాధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు

## డ్రీమ్ ఫౌండేషన్ స్కూల్ విద్యార్థులకు అభినందన

యానాం, ఏప్రిల్ 30: పదవ తరగతి పరీక్షలో విద్యార్థులు ప్రతిభ కనబర్చడంతో డ్రీమ్స్ ఫౌండేషన్ స్కూల్ ప్రతినిధులు, విద్యార్థులను పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావును సత్కరించారు. ఈ సందర్భంగా నలుగురు విద్యార్థులను పరిపాలనాధికారి అభినందించారు. కార్యక్రమంలో డ్రీమ్స్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ నల్లం రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
- MAY 2018

## విద్యార్థులకు అభినందనలు

**యానాం:** పదో తరగతి పరీక్షల్లో పదికి పది పాయింట్లు సాధించిన డ్రీమ్స్ ఫౌండేషన్ హైస్కూల్ విద్యార్థులు ఎస్.గాయత్రి, కె.మౌనిక, ఎస్.జగదీష్, జి. సందీప్‌లను ప్రాంతీయ పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్‌లు సోమవారం అభినందించారు.

## ఫలితాలపై సమీక్ష

నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పది ఫలితాలపై పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు సోమవారం ఉదయం సమీక్షించారు. విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్, సర్వశిక్షాభియాన్ అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కమిడి ప్రభాకరరావు, పిల్లి రుద్రరామగోపాల్‌తో మాట్లాడారు. యానాంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల 6, 7, 8, 9 తరగతి వార్షిక పరీక్ష ఫలితాలు బుధవారం విడుదల చేయనున్నట్లు విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్ తెలిపారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని శారదావిద్యానికేతన్ ఎయిడెడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిక్కాల వెంకటేశ్వరరావు తెలిపారు.

**యానాం:** సాంకేతిక కారణాలతో ఆదివారం రావాల్సిన ఫలితం నిలిచిపోయిన వివేకానంద పబ్లిక్‌స్కూల్ పదో తరగతి విద్యార్థుల ఫలితాలు సోమవారం సాయంత్రం విడుదలయ్యాయని విద్యాశాఖాధికారి సాయినాథ్ తెలిపారు. 28 మంది విద్యార్థులు పరీక్ష రాయగా నూరుశాతం ఉత్తీర్ణత లభించినట్లు వివరించారు.

## 'పీజీ విద్యార్థులకు సీట్లు కేటాయించాలి'

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలోని ప్రైవేటు వైద్యకళాశాలలు 28 మంది పీజీ విద్యార్థులకు ఖాళీగా మిగిలిపోయిన మెడిసిన్ సీట్లు ఇవ్వాలని మద్రాస్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మాప్‌అప్ కౌన్సెలింగ్ తర్వాత మిగిలిపోయిన సీట్లను గతేడాది సెన్‌టాక్ ద్వారా సీట్లు పొందినా కళాశాలలు సీట్లు ఇవ్వకుండా తిరస్కరించినవారికి సీట్లు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.

సాక్షి 1 MAY 2018

## ఉద్యోగులు అంకితభావాన్ని అలవర్చుకోవాలి



సుబ్బారావు దంపతులను సన్మానిస్తున్న అధికారులు

యానాం: విధి నిర్వహణలో అంకితభావాన్ని అలవర్చుకోవడం ద్వారా ప్రజల మన్ననలు పొందవచ్చునని పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. యానాం స్టాటిస్టికల్ డిపార్ట్‌మెంట్‌లో ఇన్‌స్పెక్టర్ పని చేసిన ఎలిపే సుబ్బారావు ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం మినిసివిల్‌స్టేషన్‌లో పొరకార్యాలయ ఉద్యోగులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకుముందు సుబ్బారావు, శీలారాణి దంపతులను ఆయన దుశ్శాలువాకప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పుదుచ్చేరి స్టాటిస్టికల్ జేడీ సుందరమూర్తి, ఎస్‌.కరుణాకరన్, సురేష్, పురుషోత్తం, ఎం.అప్పారావు, తొత్తరమూడి సత్యనారాయణ, బడుగు ఈశ్వరరావు, నల్లా సూర్యప్రకాష్, సురేష్, కొల్లు నూకాంబరం పాల్గొన్నారు.

## టెన్త్‌లో శారదా స్కూల్ నూరు శాతం ఉత్తీర్ణత



పరిపాలనాధికారిని సత్కరించిన డ్రీమ్స్ విద్యార్థులు

యానాం: శారదా విద్యా నికేతన్ ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని హెచ్‌ఎం సీహెచ్ వెంకటేశ్వరరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. 72 మంది పరీక్షకు హాజరుకాగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని తమిరి మౌన్యకృష్ణ 10 జీపీఏ సాధించిందని తెలిపారు. ఇద్దరుకు 9.8, ఒక విద్యార్థికి 9.7, పదకొండు మందికి 9.5, నలుగురు విద్యార్థులకు 9.2 జీపీఏ సాధించారని తెలిపారు. విద్యార్థులను పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు, పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు అభినందించారు.

### ఆర్‌ఏఓను సత్కరించిన డ్రీమ్స్ విద్యార్థులు

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన డ్రీమ్స్ ఫౌండేషన్ స్కూల్ విద్యార్థులు సోమవారం పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావును కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

## 'నా ఉద్దేశ్యాన్ని తప్పుగా అర్థం చేసుకున్నారు'

యానాం:

స్వర్ణ గ్రామాలుగా అధికారులు నిర్ధారించని వాటికి ఉచిత బియ్యాన్ని నిలిపివేస్తామని చేసిన ప్రకటన ఉద్దేశ్యాన్ని అందరూ తప్పుగా అర్థం చేసుకున్నారని ఎల్జీ కిరణ్‌బేడీ స్పష్టం చేశారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఉచిత బియ్యం ఆపే ప్రసక్తేలేదని స్వర్ణ గ్రామాలుగా మారాలన్నదే తన ఉద్దేశ్యమన్నారు. ఇదిలా ఉండగా ఎల్జీ ప్రకటనతో డీఎంకే, ఏఐఏడీఎంకే దీనిపై ఉద్యమాలు చేయడానికి సిద్ధపడుతున్న సమయంలో ఆదివారం ఆమె తన నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపారు

### ఏపీఎల్ కార్డుదారులకు ఉచిత బియ్యం లేదు

ఉచిత బియ్యం పంపిణీలో మళ్లీ ఎల్జీ బేడీ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. దారిద్ర్యరేఖకు దిగువననున్న (ఏపీఎల్) కార్డుదారులకు ఉచిత బియ్యాన్ని వచ్చే మూడు నెలలు కాలానికి నిలుపుదల చేయాలంటూ ఎల్జీ సోమవారం సివిల్ సప్లయిస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత శాఖ ఈ మూడు నెలలు ఇంటింటికీ సర్వే చేసి కార్డుదారుల వివరాలను పరిశీలిస్తారని తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువననున్న వారికి ఉచిత బియ్యం పథకాన్ని సక్రమంగా అమలు చేయడమే ఈ సర్వే ఉద్దేశ్యమన్నారు. పుదుచ్చేరి వ్యాప్తంగా బీపీఎల్ కార్డులు 1,62,200, ఏపీఎల్ కార్డులు 1,51,380 ఏఏవై కార్డులు 27 వేలు ఉన్నాయి. వీటికి బియ్యం పంపిణీకి నెలకు ప్రభుత్వం రూ.15 కోట్లు ఖర్చు చేస్తోంది.

## హోరాహోరీగా క్రికెట్ టోర్నీ

యానాం: పుదుచ్చేరి ప్రభుత్వం యానాం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొన్ని రోజులుగా గిరియాంపేట గ్రౌండ్‌లో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌లో కనకాలపేట జట్టు, అంబేద్కర్‌నగర్ జట్టు ఫైనల్స్‌కి చేరుకున్నాయి. సోమవారం జరిగిన సెమీస్‌లో సావిత్రినగర్ జట్టుపై కనకాలపేట జట్టు విజయం సాధించగా, మరో సెమీఫైనల్‌లో దరియాలతిప్ప జట్టుపై అంబేద్కర్‌నగర్ జట్టు విజయం సాధించింది. ప్రతి శని, ఆదివారాల్లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో నియోజకవర్గ పరిధి నుంచి 10 జట్లు పాల్గొన్నాయి. విన్నర్స్‌కు రూ.25 వేలు, రన్నర్స్‌కు రూ.15 వేలు బహుమతిగా అందనున్నాయి. ఈ కార్యక్రమంలో కెప్టెన్ కోనవాని, కె.వీరభద్రరావు పాల్గొన్నారు.

1 MAR 2018 ప్రజా
1 MAR 2018

# డ్రీమ్స్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



యానాం/ప్రజాన్యూస్ : పదవ తరగతి పరీక్షల్లో యానాం డ్రీమ్స్ పాఠశాల విద్యార్థులు అత్యున్నత ప్రతిభను కనబరిచినట్లు ఆ పాఠశాల ఛైర్మన్ నల్లం రంగ నాయకులు తెలిపారు. సోమవారం ఉదయం ఆయన 'ప్రజాన్యూస్'తో మాట్లాడుతూ 28 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిం చారన్నారు. నలుగురు 10/10 పాయింట్లు సాధించగా ఐదుగురు విద్యార్థులు 9.8, నలుగురు విద్యార్థులు 9.7, నలుగురు విద్యార్థులు 9.5, ఇద్దరు 9.2, ముగ్గురు 9.0, ఒకరు 8.8, ముగ్గురు 8.5 పాయింట్లు సాధించారన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులను, తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం, డైరెక్టర్ సిహెచ్.ప్రసాదొరెడ్డిలు అభినందించారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

యానాం/ప్రజాన్యూస్ : స్థానిక సుంకర పాలెం యానాం శ్రీ చైతన్య పాఠశాలల యందు శ్రీ చైతన్య విద్యా సంస్థల ఉత్తరాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఏజిఎం ఎంవి సురేష్, కాకినాడ విభాగపు రీజనల్ ఇన్‌ఛార్జి పి.గోపీనాథ్, పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.మోహన్‌రెడ్డి సమక్షంలో ప్రైమరీ విద్యార్థులు తమ ప్రైమరీ దశను విజయ వంతంగా ముగించుకుని హైస్కూల్ దశలోకి అడుగిడుతున్న సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.మోహన్‌రెడ్డి పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు పలు సాంస్కృతిక కార్య క్రమాల్లో పాల్గొని తమ ఆటపాటలతో అందరిని మంత్రముగ్ధుల్ని చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల ప్రతిభను చూసి పాఠశాల యాజమాన్యం వారికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బాల్యదశలో పిల్లలు పసిమొగ్గల్లాంటి వారని, ఉపాధ్యాయులు వారిని తోటమాలిలా చూసుకుంటే వారి భవితవ్యం చక్కగా పుష్పిస్తుందని, తద్వారా భావిభారత పౌరు లుగా ఎదిగి ఈ దేశం ఖ్యాతిని ప్రపంచ దశదిశలా పరిమళింప చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రైమరీ ఇన్ ఛార్జిలు, డీన్లు, ఏవోలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
1 MAR 2018

# తీరని ఇంధన కష్టాలు

ప్రజాశక్తి - యానాం

యానంలో పెట్రోల్, డీజిల్ 4 రోజులుగా దొరకక వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పెట్రోల్ బంకులకు రోజుకు 4 ట్యాంకర్లు వచ్చేవి. ప్రస్తుతం రోజుకు 2 ట్యాంకర్లు మాత్రమే సరఫరా చేయడంతో సోమవారం సైతం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెట్రోల్, డీజిల్‌ను వచ్చిన వారికి పెద్ద పెద్ద డబ్బాలతో ఆటోలలో, వాహనాలలో తరలింయకు పోవడంవల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు తెలిపారు. అధికారులు స్పందించి ఇంధనం బయట ప్రాంతానికి తరలిపోకుండా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

యానాం: పదోవ తరగతి పరీక్షల్లో యానాం టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులను యానం ప్రాంతీయ పరిపాలనా అధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు తన అధికార కార్యాలయంలో అభినందించారు. సోమవారం ఆయన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, పుట్టిన ఊరుకి, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.